

# ఎర్రగులాబీలు

వి.వి.బి. రామారావు

సావిత్రిని గురించి పొరపడ్డాను

"కళ్లుండీ. ఆ మాత్రం తెలుసుకోలేవూ?" మందలించింది శ్రీదేవి.

అసలు ఆర్డర్సు వచ్చినపుడు నేను బందరులో లేను. రెండు రోజులు శెలవు పెట్టి గుడివాడ వెళ్లా, శ్రీదేవి భాషలో "పుట్టింటికి" అమ్మ గోల, వదిన దెప్పి పొడుపులూ భరించలేక.

"ఏం గిరిజమ్మగారూ, మీ శ్రీదేవిగారు శెలవివ్వరేం? స్నేహితురాలంటేనే ఇంత 'ఇది' అయిపోయి వెనక ఉన్న చెవులన్నిటినీ మరిచిపోతే, ఇకముందు ఆ వరుడొస్తే మేం వచ్చి చూడాల్సిందేనన్నమాట" వదినగారి ఉత్తరంలో ఆవిడ జెలసీ, పొసెసివ్‌నెస్ కొద్ది పాళ్లలో రంగరించబడి అభిమానం ఘాటని పించి వెంటనే రెండు రోజులు శెలవు పెట్టాను.

నేను బందరు తిరిగొచ్చేసరికి శ్రీదేవి నాకోసం కాలుకాలిన పిల్లిలా తిరుగుతోంది.

"గిరిజా, నువ్ వెళ్లగానే తెలిసింది. టెలిగ్రాం ఇచ్చేద్దామనుకున్నా!"

టెలిగ్రాం అంటే బామ్మకి భయం. నాకు బామ్మ పోలికలున్నాయంటుంది వదిన. శ్రీదేవి టెలిగ్రాం అనేసరికి నాకు కొంచెం వణుకు గొంతులో మొదలైంది.

నన్ను ఆట పట్టించడం శ్రీదేవికి సరదా.

"ముఖ్యవార్త శుభమో అపశుభమో నువ్ తేల్చుకో!"

"అసలు నువ్ చెబితేకదా!"

"రెడ్ రోజ్‌కు విశాఖ బదిలీ అయింది."

"వాట్! మరి ఆ తుమ్మెద సంగతి?"

శనివారం సాయంకాలం గోదావరి ఎక్స్‌ప్రెస్, ఆదివారం సాయంకాలం డౌన్. ఇంతే సంగతులు."

"నువ్ అత్తగారి వయితే కోడలుపని ఖాళీ–"

టూకీగా రెడ్ రోజ్ కథ – రెడ్ రోజ్ అంత అందంగానూ, అంత సౌరభాన్ని వెద జల్లుతూనూ ఉంటుంది. మా కొలీగ్. అంతా కలిసి డివిజనల్ ఆఫీసులో పనిచేస్తున్నాం. రోజ్ పెనిమిటికి నోబుల్ కాలేజీలో ఉద్యోగం ట్రాన్స్‌ఫర్‌లు లేని బ్రతుకు. రోజ్ తన వైవాహిక జీవితంలో ఆనందాన్నీ, తృప్తినీ, సౌఖ్యాన్నీ వాటికి సన్నిహితమైన ఇతర అనుభూతుల్నీ మా "పెళ్లికాని" పిల్లల ఎదుట దండోరావేస్తూ ప్రదర్శిస్తూ ఉండడమే కాకుండా – మావంక తిరిగి – పాపం వీళ్లకి పెళ్లికాలేదు. వీళ్లకా ఆనందాలేం తెలుస్తాయ్–పూర్ క్రీచర్స్–' నిజంగా ఆమె దృష్టిలో మేం మనుషులం కాదు. బీద కీటకాలం. పెళ్లికాకపోడానికి కారణం మాలో ఏదో పెద్ద లోపమేనని ఆమె నమ్మకం.

ఆమె వైవాహికానందానికి ఈ ట్రాన్స్‌ఫర్ ఘోరమైన అవరోధం. భర్త బందరూ, భార్య విశాఖా, దేవుడిబిడ్డ రోజ్‌కి ఇది చిన్న సైజు శిక్షేమోననిపించింది నాకు.

## రాలిన ముత్యాలు

..... శ్రీ సోమసుందర్ .....

పాతాళలోకంలో సరీసృపాలు
నడుపుతున్నా యట వేద పాఠశాలలు
అధర్వణ వేదంలోగల అణ్వ్యాస్త్ర రహస్యాలు
పరిశోధించి దించుతాయట సాకల్యంగా!

## ఎర్ర గులాబీలు

"రోజ్ అంటే నీకు అంత కసిఅన్నమాట ట్రాన్స్‌ఫర్ వార్త నాకు వైర్‌చేసి చెబుదామనుకున్నావన్నమాట?"– కసిగా అడిగాను.

'యూ ఫూల్ రోజ్ హాయి మన కనవసరం. ఇక రోజ్ తన విగ్రహం పట్టుకొస్తుంది మనదగ్గరికి. బీ కేర్ ఫుల్!''

"వాట్ కెన్ యూ మీన్?''

"రోజ్‌తో పాటు మనకీ ట్రాన్స్‌ఫర్ అయింది విశాఖ. రేపు మాంచిరోజు. బయలుదేరి పోదాం.''

– తీరా విశాఖ వచ్చాక డివిజనల్ ఆఫీసు వాళ్లు విసిరేసినట్టున్న బిల్డింగుల్లో ఉన్నట్టు తెలిసింది. రోజ్ రాజేంద్రనగర్. నాకూ, శ్రీదేవికీ (ఎంత అదృష్టం), ద్వారకా నగర్.

మాకు రోజ్ వదిలిపోయిందనుకున్న తృప్తి లేకుండా సావిత్రి ప్రత్యక్షమైంది.

శ్రీదేవి మనుషుల్ని ఇట్టే చదివేస్తుంది.

"ఎవరే ఆమూర్తి?' శ్రీదేవి ప్రశ్న వెయ్యకముందే దానిముఖంలో ఈ ప్రశ్నని చూశాను.

"నాకేంతెలుసు! నువ్ అడగాలిందే?''

బుంగమూతి పెట్టేసిన శ్రీదేవి మరో అరగంటకి డైరెక్ట్‌గా మనసులోని విషయం మళ్లీ ప్రస్తావించింది

"అబ్బ! మూర్తి మూర్తి' అని బోర్ కొట్టేస్తోందే. రోజ్‌నయమనిపిస్తోంది.. ఆవిడపేరు నీకు తెలుసా?''

"సావిత్రి!''

'భేష్! మూర్తి అసలుపేరు సత్యమూర్తి అయి ఉండవచ్చు!

'పోనీ సత్యవంతుడే అనుకో ఏంపోయింది?' నేనన్నా.

"అసలు ఆవిడ ముఖంచూస్తే...''

"చాలా ఆనందంగా ఉంది. రోజ్‌కు రెండింతలు ఆనందాన్ని సౌరభంలా వెదజల్లింది. మూర్తి ఆమెలవర్ అయి ఉంటాడు.'

లంచ్ బ్రేక్‌లో ఓ అరగంట సోయగ్‌లో బాతాగానీ. "మూర్తికి కాఫీలో ష్యుగర్ ఎక్కువయితే చిరాకు... మూర్తికి టీతోపాటు స్నాక్స్ కావాలి... నిన్న ఇరవై అడిగా సినిమాకెల్దామని. లేవనేశాడు హామీన్ అఫ్ హిమ్..''

మిషనరీ స్కూల్ యాక్సెంటు- వయ్యారంగా కట్టుకున్న గంజి పెట్టిన నేత చీర. మూర్తి సావిత్రి లవర్ అనుకున్నాను. అదే నేను చేసిన పొరపాటు "కళ్లండీ ఈ

### జేబుదొంగల మహాసభ!

పశ్చిమ జావాలోని బాండుంగులో జావా ద్వీప జేబుదొంగ మహాసభ జనవరిలో జరిగిందని ఒక వార్తా సంస్థ తెలియజేసింది.

జావా ద్వీపంలోని జకర్తా, బాండుంగ్, సెమిరాంగ్. సురబాయా నగరాలకు చెందిన జేబుదొంగలు ఈ మహాసభకు హాజరయ్యారు. నగరంలోని అత్యంత విలాసవంతమైన ప్రాంతంలో ఈ మహాసభ జరిగింది.

దక్షిణ సుమిత్రాలోని పాలెంబాగ్ నగరం నుంచి యిద్దరు జేబుదొంగలు ఈ మహాసభకు పరిశీలకులుగ వచ్చారు.

వచ్చే సంవత్సరం జేబుదొంగతనాల ఏర్పాట్లను ముఖ్యంగా ప్రభుత్వం నేర నిరోధానికి ఉచితమైన చర్యలు తీసుకుంటున్న దృష్ట్యా జరగవలసిన ఏర్పాట్లను రూపొందించుకోవడానికి ఈ మహాసభ జరిగినట్లు విశ్వసించబడుతున్నది.

జేబుదొంగల్లో జిల్లాలవారీ పంపిణీ లను పటిష్ఠం చేయడానికి కూడా ఈ మహాసభ చర్యలు తీసుకుంటుంది ఇటీవల జేబుదొంగలు పెద్ద సంఖ్యలో జకర్తా నగరానికి వచ్చి చేరడం వల్ల అక్కడ మామూలుగా జేబు దొంగతనాలు చేసుకునే వారిలో అశాంతి ప్రబలడం వల్ల ఈ చర్య అవసరమైంది.

మాతం తెలుసుకోలేవూ?'' నన్ను మందలించింది శ్రీదేవి. 'యూ ఫూల్. ఆమెకు మెట్రిక్ చదువుతున్న అమ్మాయీ, ఎయిత్ చదువుతున్న అబ్బాయీ వున్నారు!'' పెళ్లయిన తరవాత కూడా ప్రతి నిముషానికీ, మూర్తి మూర్తి అని పట్టపగలు పలవరిస్తుంటే మూర్తి ఆవిడ "టుబీ'' అనుకున్నా.

– మరునటి రోజు ఐదు గంటలకి ఐదు నిముషాలుందనగానే సావిత్రి వెళ్లిపోవడం, పని ఉన్నట్టు శ్రీదేవి కిటికీ దగ్గరకు వెళ్లడం నేను గమనిస్తూనే ఉన్నాను.

ఆ సాయంకాలం శ్రీదేవి మళ్లీ బోల్డు న్యూస్ తీసుకొచ్చింది "సావిత్రి హజ్బెండ్‌కి యూనివర్సిటీలో ఉద్యోగం స్కూటర్‌మీద భార్యను డ్రాప్‌చేసి ఐదింటికి పిక్ చేసాడు.''

– మూర్తికి ఏది ఇష్టం, ఏది చిరాకు. ఎన్ని గంటలకు లేస్తాడు. ఎన్ని గంటలు నిద్రపోతాడు నిద్ర వస్తుంటే ఇంకా ఎక్కువసేపు చదివితేనంతో లైటు ఆర్పకుండా... మూర్తికి ఎన్ని తలగడాలు కావాలో మూర్తి ఏ డయర్సు (కట్) ప్రత్యేకించి కొనుక్కుంటాడో మూర్తికి ఏ వంటలు నచ్చుతాయో, ఏ రంగులంటే ఎలర్జీయో, ఇలా ఇలా వెరీ వెరీ పెర్సనల్ థింగ్స్‌తో బాటు వెరీ వెరీ సిల్లీ థింక్స్ జోడించి చెబుతుంటే చుట్టూ కూడిన ఆడా మగా చక్రాల్లా తిరుగుతున్న ఆవిడ కళ్లవంక చూస్తుండడం, శ్రీదేవికి చాలా బాధగానూ, నాకు ఎబ్బెట్టుగానూ ఉండేది

"పెట్రోల్‌కి సర్వీసింగ్‌కీ నాలుగు వందలు... హౌస్ టాక్స్ మూడు వేలు... టెలిఫోన్ బిల్...''

మరో రోజు సావిత్రి వల్లె వేస్తోంది. ఎక్స్‌పెరిమెంటుగా వినలేక బయట ఎండగా ఉన్నా మెట్లు దిగాను ఊపిరాడక.

సావిత్రి బోరు ఆఫీసులో– అనంతరం, ఇంటిదగ్గర సావిత్రి బోరు గురించి శ్రీదేవి బోరు.

బొమ్మ పోరు గెలిచేటట్టుంది. ఈ సంబంధం మూడొంతులు ఖాయమవుతుందట. శ్రీదేవిని ఎలా వదలమన్నా అన్న బెంగ పీకుతోంది మనసులో.

విశాఖవచ్చి నెలరోజులవుతోంది. శ్రీదేవి

అప్పటికప్పుడే నన్ను వదిలెయ్యాల్సి వస్తుం దన్న భయంతోనో ఏమో పక్కింట్లో ఓ అమ్మాయితో చాలా లోతుగా స్నేహం చేసేసింది.

"స్కూటర్ అబ్బాయి ఈరోజు రాలా?" అడుగుతోంది బయట వరండామీదకొచ్చి.

ఇలాంటి "వాసనలు" అరమైలు దూరం నుండి పీల్చగలగడం శ్రీదేవి సొంతంగా నేర్చుకున్న విద్య.

చిరునవ్వు నవ్వేసింది పక్కింటమ్మాయి. "అదిసరేగాని సావిత్రిగారిని మీకు తెలుసా?"

"సావిత్రా? ఎవరావిడ?"

"ఓస్, బడాయి, మీ ఆఫీసులోనే ఉద్యోగం...నేనూ అ ఆ లూ, ఇ ఈ లూ చదువుకున్నా...బొత్తిగా అంత చవట కింద కట్టెయ్యకండి."

"ఓహో ఆవిడా! మహాపతివ్రత!"

"వ్యంగ్యమా!" అమాయకంగా అడిగి నట్టుడిగింది పక్కింటమ్మాయి.

నా వంక చూసింది శ్రీదేవి.

"కాదండీ, ఆవిడకు మూర్తే లోకం... మూర్తికి ఆవిడే లోకం"

మూర్తికి ఆవిడేలోకం కావచ్చునేమో! ఆవిడకు మూర్తి కాదు" దివ్యదృష్టితో చూస్తున్న ఋషి పుంగవుడిలా మొహం పెట్టేసింది పక్కింటమ్మాయి.

"అంటె?"

"ఈరోజు లక్ష్మీవారం ... శనివారం వరకూ ఆగండి"

తక్కున ఆపేసింది డిస్కషన్.

శనివారం సావిత్రిని స్కూటర్ పికప్ చెయ్యలేదని రూంకు రాగానే చెప్పేసింది శ్రీదేవి.

కాస్త సేదతీరుతుండగా పక్కింటమ్మాయి వచ్చింది.

"బియ్యం పడేశారా?"

"లేదు"

"మరేం అనుకోకండి. మా ఇంట్లో భోజనం చేద్దురుగాని ... చెల్లికి శనివారం సినిమాకు వెళ్ళిపోయింది. నాకు తలనొప్పిగా ఉందని వెళ్ళడం మానేశా. చెల్లి యూనివర్సిటీలో చదువుతోంది. నేను సంగీతం నేర్చు కుంటూ చెల్లెల్ని చూసుకుంటూ..."

తొమ్మిది దాటుతోంది. కబుర్లు చెప్పు కుంటూ భోజనాలు చేసేశాం. మా గోంగూర పచ్చడీ, నల్ల కారికారం, నేను ఇంటి నుంచి తెచ్చిన నెయ్యి...

"సావిత్రి వచ్చేసినట్లుంది" టప్ అని లైట్ ఆర్పి కిటికీ వద్దకు పరిగెట్టింది పక్కింటమ్మాయి.

శ్రీదేవీ, శ్రీదేవి వెనకాల నేనూ కిటికీ దగ్గరకు వెళ్ళకుండా ఉండలేక పోయాం.

ఆటో వెనక్కి వెళ్ళిపోయింది.

సావిత్రి తలుపు దగ్గరకు రాకుండానే 'హాయి డార్లింగ్!' అని పలకరింపు. నేను నెలరోజులకు చూస్తున్నాయినే.

"సూర్యనారాయణగారని ఎల్. ఐ. సీ ... పదిహేనేళ్ల క్రిందట పాపం పెళ్లయిన సంవత్సరానికే ఆవిడ స్టౌ అంటుకుని పోయిం దట.. సావిత్రి లేకపోతే ఏమయేవాడో..."

"మరి సావిత్రి హస్బెండ్?"

"ఆయన దోవకు ఆవిడ అడ్డురాదు ... ఆవిడ దోవకు..."

నేను మరి వినదలుచుకోలేదు.




విశిష్టమైన ఉత్పత్తి: అల్ట్రామెరైన్ & పిగ్ మెంట్స్ లిమిటెడ్, రాణిపేట, తమిళనాడు. అమ్మకము: ప్యారీ & కో లిమిటెడ్